# నీటి చుక్కలు.. నేటి రైతు వెతలు!!

డా॥ ఎ.బి.కె. ప్రసాద్



"చెట్టుకొట్టి, మెట్టతవ్వి, కంప పొదల నరికి కాల్చి
పుడమిదున్ని పండించిన మొదటివాడు తెలుగువాడు"
– కాళోజీ

ప్రచురణ
రైతునేస్తం








ఈ పుస్తకానికి ప్రత్యేకంగా కార్టూన్లు అందించిన మిత్రుడు, వ్యంగ్య చిత్రకారుడు చిరంజీవి శంకర్‌కు కృతజ్ఞతలు. -ఎబికె

# నీటి చుక్కలు..
# నేటి రైతు వెతలు !!


*సంకలనం :*

**డా॥ ఎ.బి.కె. ప్రసాద్**

*సుప్రసిద్ధ పత్రికా సంపాదకులు*

*పూర్వాధ్యక్షులు*

**ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం**

**Neeti Chukkalu.. Neti Rytu Vetalu**

**By Dr. A.B.K. Prasad**

**నీటి చుక్కలు.. నేటి రైతు వెతలు !!**

**డా॥ ఎ.బి.కె. ప్రసాద్**

ప్రథమ ముద్రణ : జనవరి, 2013

ప్రతులు : 1000

**వెల : రూ. 200/-**

ప్రచురణ :

**"రైతునేస్తం"**

11-6-657, రెడ్‌హిల్స్,

నాంపల్లి, హైదరాబాద్-4

ఫోన్ : 9676797777

ప్రతులకు

1. రైతునేస్తం, 11-6-657, రెడ్‌హిల్స్, నాంపల్లి, హైదరాబాద్-4
2. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, బ్యాంకు స్ట్రీట్, హైదరాబాద్
3. నవోదయ పబ్లిషర్స్, కాచిగూడ, హైదరాబాదు

ముద్రణ :

**రైతునేస్తం ప్రెస్**

11-6-657, రెడ్‌హిల్స్, నాంపల్లి, హైదరాబాద్-4

ఫోన్ : 040-65345979

# ముందుమాట

**క**డచిన యాభైఏళ్లలో నేను సంపాదకుని హోదాలో పనిచేసిన వివిధ తెలుగు దినపత్రికలలో, రాష్ట్రంలోని మూడు ప్రాంతాల **(కోస్తా, రాయలసీమ, తెలంగాణ)** రైతాంగం ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న సమస్యల గురించి, ముఖ్యంగా రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజాబాహుళ్యం మౌలిక ప్రయోజనాలు పట్టని కేంద్ర, రాష్ట్ర పాలకుల వల్ల పరిష్కారానికి నోచుకోని నదీ జలాలకు సంబంధించిన వివాదాల గురించి విస్తృతంగా చర్చిస్తూ వచ్చాను. ఈ సమస్యలలో ఎక్కువ భాగం ఏదో ఒక రూపంలో రాష్ట్రరైతాంగాన్ని, వ్యవసాయ కార్మికుల్ని, తద్వారా రాష్ట్రాన్నీ వేధిస్తూనే ఉన్నాయి. మూడు ప్రాంతాల రైతాంగం ఎదుర్కొంటున్న వ్యవసాయరంగ సమస్యలలో ప్రధానమయిన సేద్యపు నీరు, జలవనరుల పంపిణీకి సంబంధించి, అంతర్రాష్ట్ర నదీజలాల వ్యవస్థకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలను వివిధ కోణాల నుంచి తెలుసుకోడానికి ఉపయోగపడగల సంపాదకీయాలను, సమీక్షా వ్యాసాలను పుస్తక రూపంలో తీసుకు రావడానికి ప్రయత్నించాను. ఇందులో దేశీయ న్యాయ స్థానాలు జల వివాదాలపై వెలువరించిన తీర్పుల ప్రస్తావనతోపాటు అంతర్జాతీయ న్యాయస్థానాలు (ట్రిబ్యునళ్ళు) చెప్పిన తీర్పులను కూడా ఉదాహరించాను. ఇటీవలకాలంలో 'రాజకీయ నిరుద్యోగుల' మూలంగా నీటి చుక్కల చుట్టూ, నేటి రాజకీయాలు ఎలా తిరుగుతున్నాయో అర్థం చేసుకోడానికి వీలైనంత సమాచారాన్ని కూడా ఇందులో పొందుపరచాను. అలాగే స్పష్టమైన అవగాహన కోసం, పాఠకులకు 'జలయజ్ఞం' ద్వారా వివిధ ప్రాంతాల్లో అమలులోకి వచ్చిన సేద్యపు నీటి పథకాల (ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన) నిజానిజాలను కళ్లకు కట్టి చూపే పటాలు విప్పిన లెక్కలనూ పొందుపరిచాను.

ఈ సందర్భంగా మరుగున పడుతున్న ఒక బండ సత్యాన్ని ఇక్కడ స్పష్టం చేయక తప్పదు. అదేమంటే – **దివంగత నేత వై.యస్. అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో పెద్ద ఎత్తున జలయజ్ఞం పనులను చేపట్టారు. తొలుత ముప్పయివేల కోట్లతో ప్రారంభమైన జలయజ్ఞం పనులు క్రమంగా లక్షన్నర వేల కోట్ల అంచనాకు చేరుకున్నాయి.** తాను ప్రజాప్రస్థానంలో ఇచ్చిన మాట మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నదులలో వృధా అయ్యే ప్రతి నీటి చుక్క సముద్రం పాలుగాకుండా వినియోగంలోనికి తీసుకురావాలని ఆయన తపనతో సంకల్పించారు.

అప్పట్లో వై.యస్. ప్రభుత్వం చేపట్టిన ఈ పనులకు నిధులు ఎక్కడినుండి వస్తాయనీ, అనుమతులు ఏవిధంగా తెస్తారనీ విమర్శలు గుప్పించిన ప్రతిపక్షపార్టీలు రాష్ట్రంలోని జలయజ్ఞం పనులను అడ్డుకునేందుకు ఇతోధికంగా ప్రయత్నించాయి. పొరుగున ఉన్న తమిళనాడు, ఎగువనున్న కర్ణాటక, మహారాష్ట్రలలో అక్కడి కావేరి, ఆల్మట్టి, బాబ్లీ ప్రాజెక్టులను పూర్తి చేసుకునేందుకు అక్కడి పాలక, ప్రతిపక్షాలన్నీ ఒక్క తాటిపైకి వస్తే ఇక్కడ మాత్రం ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు మోకాలడ్డ జూడడం ఓ రాక్షసానందం! రాష్ట్రంలోని జలయజ్ఞం ప్రాజెక్టులకు ప్రధాన అడ్డంకిగా మారి భూసేకరణ విషయంలో వై.యస్.

ప్రభుత్వం **ముందుగా చేపట్టిన కాల్వల నిర్మాణాన్ని సైతం హ్రస్వదృష్టితో విమర్శించిన ప్రతిపక్షాలు** ప్రజల శాశ్వత ప్రయోజనాల్ని పక్కనబెట్టి తమ రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చి తమ సంకుచిత భావాన్ని చాటుకున్నాయి. నిజానికి **కాటన్ మహాశయుడు కూడా వందేళ్లనాడు అనుసరించిన పద్ధతీ ఇదేనని మంద బుద్ధులు తెలుసుకోవాలి.**

వై.యస్. ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో చేపట్టిన జలయజ్ఞం పనులలో తెలంగాణ, రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాలలోని మరుగనపడిన ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసేందుకు నడుంబిగించారనేది జగమెరిగిన సత్యం. అయితే వై.యస్. తరువాత వచ్చిన పాలకులు జలయజ్ఞాన్ని సడలించటంతో ఇప్పుడు ఆ పనులు అస్తవ్యస్తంగా మిగిలిపోయాయి. 2004-09 మధ్యకాలంలో వై.యస్. ప్రభుత్వంలో సాగునీటి వ్యవహారాలను పర్యవేక్షించిన **తెలంగాణ ప్రాంతానికే చెందిన మంత్రివర్యులు పలు సందర్భాలలో "తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు అమోఘమని"** వై.యస్.ని కీర్తించినవారే. అయితే వై.యస్. మరణానంతరం రాష్ట్రంలో తలెత్తిన పరిణామాల నేపథ్యంలో సదరు మంత్రివర్యులు వై.యస్. పాలనలోని జలయజ్ఞం పురోగతిని వక్రీకరించి కేంద్రంలోని రాష్ట్ర వ్యవహారాల ఇన్-ఛార్జికి నివేదిక సమర్పించిన వైనమూ తెలిసిందే. మారిన గౌరవమంత్రివర్యులు పొన్నాల వారి నివేదికను అనుబంధంలో చూడవచ్చు.

దివంగత నేత వై.యస్. ప్రతిష్టను మసకబార్చే ప్రయత్నం చేసిన ఆనాటి నివేదికను, వై.యస్. ఐదేళ్ల పాలనలో జలయజ్ఞం పనుల పురోగతిని వివరించే ప్రాజెక్టుల వివరాలను పాఠకుల విజ్ఞత కోసం అనుబంధాల్లో యథాతథంగా ప్రచురిస్తున్నాము. జలయజ్ఞం పనుల్లో వాస్తవాలేమిటో, వక్రీకరణలో ఏమిటో, నిగ్గుతేల్చే బాధ్యతను విజ్ఞత కలిగిన పాఠకులకు వదిలేస్తున్నాను.

ఈ గ్రంథ ప్రచురణకు ఎంతో చొరవ చూపి, వ్యయప్రయాసలకోర్చి ఈ రూపంలో ప్రచురణ భాగ్యం కల్పించిన **"రైతునేస్తం", "పశునేస్తం"** పత్రికల సంపాదకుడు శ్రీ వై. వెంకటేశ్వరరావు గారికి, ఈ పుస్తకంపై తమ అమూల్య అభిప్రాయాలను ఆర్ద్రతతో అందజేసిన మాజీ వ్యవసాయశాఖామంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, రైతు నాయకులు శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు శ్రీ కోదండరెడ్డి, మాజీ శాసనసభ్యులు, విశ్లేషకులు శ్రీ ఎన్. శివరామరెడ్డి, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు, రైతాంగ సమస్యలపైన, జలవనరుల పైన సాధికార విశ్లేషకులు శ్రీ టి. లక్ష్మీనారాయణ గార్లకు నా కృతజ్ఞతలు. రాష్ట్ర రైతు నాయకులు శ్రీ కొల్లి నాగేశ్వరరావు, శ్రీ లక్ష్మీనారాయణగార్లు అడిగిందే తడవుగా వివాదంలో ఉన్న ప్రాజెక్టులపైన సశాస్త్రీయమైన వివరణలు ప్రత్యేకంగా అందజేశారు. వాటిని ప్రత్యేక ఆత్మీయ అనుబంధాలలో చూడవచ్చు. వారికి నా కృతజ్ఞతలు. అలాగే, తాజా విషయాలపైన సమాచార సేకరణలో నాకు చేదోడు, వాదోడైన సీనియర్ పాత్రికేయ మిత్రుడు శ్రీ బుర్రా విజయశేఖర్‌కు నా కృతజ్ఞతలు.

**- ఎబికె**

స్పందన

# ఈ సంపుటి ఒక "ఖజానా"!

శ్రీ ఎ.బి.కె. ప్రసాద్ అందరిలాంటి పాత్రికేయుడు కాదు. పాత్రికేయుల్లో ఒక నిష్ణాతుడు. మంచి పుస్తకం మార్కెట్‌లోకి వచ్చిందంటే అది తన దగ్గరికి చేరవలసిందే. అవధుల్లేని జ్ఞానతృష్ణ గల మేధావి. బహుముఖ ప్రతిభావంతుడు. ఈ సంపుటిలో వ్యవసాయానికి సంబంధించి, రైతు జీవితానికి సంబంధించి, అనేక కోణాలనుండి విలువైన వ్యాసాలున్నాయి. సాధారణ పాఠకులకు, జూనియర్ పాత్రికేయులకు, రాజకీయ కార్యకర్తలకు ఇది రిఫరెన్స్ పుస్తకంగా ఉపయోగిస్తుంది.

పాతికేండ్లుగా వ్యవసాయంలో గొప్పపరివర్తన వచ్చింది. అంతా మార్కెట్ మయమయింది. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ఆఖరుకు ముఖ్యమైన వ్యవసాయ పనులకు కూడా యంత్రాల మీద ఆధార పడక తప్పడంలేదు. స్వంతశ్రమ పాటు తగ్గిపోయింది. సస్యవృద్ధికి తోడ్పడే సంభారాలు (ఇన్‌పుట్స్) కొనుగోళ్ళకు, ఉత్పత్తుల అమ్మకానికి వ్యాపార - పెట్టుబడీదారీ వర్గాల మీద ఆధారపడక తప్పింది కాదు. వ్యవసాయ ఖర్చులు, కుటుంబ ఖర్చులు యిబ్బడి ముబ్బడిగా పెరిగిపోయాయి. కరువుకాటకాలకు మునుపటిలాగా తట్టుకొనే పరిస్థితి కాదు ఇప్పుడు. రుణ బాధకు, అవమానాలకు తాళలేక ఆత్మహత్యలే శరణ్యంగా పరిస్థితి మారిపోయింది.

పంట గ్యారంటీకి, ఆహార భద్రతకు నీటి పారుదల సౌకర్యం రైతుకు ఆసరాగా భావించాలి. తగినన్ని కేటాయింపులు లేక ప్రాజెక్టులు నత్తనడక సాగిస్తున్నాయి. నదీ జలాలు "ప్రవహించే బంగారమని" ఒకనాడు సర్ ఆర్థర్ కాటన్ నొక్కి వక్కాణించాడు. గోదావరి నదీ జలాలు ఏటా రెండు, మూడువేల టి.యం.సిలు వృధాగా సముద్రం పాలవుతున్నాయి. అందులో పదిశాతం కృష్ణా, నాగార్జునసాగర్ ఆయకట్టుకు తరలిస్తే దుర్భిక్షప్రాంతాల వెతలు తీరుతాయి. ఆంధ్రప్రదేశ్‌ను సస్యశ్యామలం చేయగల, నభూతో నభవిష్యతిగా నిపుణుల ప్రశంసలు అందుకున్న జలయజ్ఞాన్ని డా. వై.యస్. ముఖ్యమంత్రిగా వున్నపుడు ప్రారంభించి, తన హయాంలో 50 వేల కోట్లు ఖర్చుపెట్టి నిర్మాణ పనులు పరుగులు తీయించారు. పూర్తిఅయ్యేలోగా కన్నుమూశారు. ఇప్పుడా జలయజ్ఞం పడకవేసింది.

ఈ అన్ని సమస్యలను ప్రస్తావించి మేలు కొలుపుగా, హెచ్చరికగా **అనేక సంవత్సరాలు ముందుగానే** ఎ.బి.కె.గారు విలువైన వ్యాసాలు రాశారు. ఆయనకివే నా అభినందనలు. ప్రతిసామాజిక కార్యకర్తకు, పాత్రికేయ మిత్రునికి ఈ పుస్తకం ఒక కరదీపికగా ఉపకరిస్తుందనుటలో సందేహం లేదు.

**- ఎన్.శివరామరెడ్డి**
శాసనసభ మాజీ సభ్యులు

# ఎ.బి.కె ఏళ్లతరబడి ఆవేదనకు అక్షరరూపం

**నూ**ట అరవై సంవత్సరాల క్రితమే ప్రఖ్యాత ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ నీటిని "ద్రవరూపంలో వున్న బంగారం"అని పేర్కొన్నారు. 1840 - 1850 ల మధ్య సంభవించిన తీవ్రమైన దుర్భిక్షం వలన లక్షలాది మంది ప్రజలు, పశువులు దుర్మరణం పాలైన హృదయ విదారకమైన చరిత్ర ఆయన హృదయన్ని కరిగించి రాజమహేంద్రవరం వద్ద గోదావరి నదిపైన, విజయవాడ వద్ద కృష్ణా నదిపైన ఆనకట్టలు నిర్మించబడటానికి కారణం అయ్యింది. పుట్టి పెరిగింది ఇంగ్లాండులోనైనా, నూతన రైలు మార్గాల నిర్మాణంపైనే ఈస్టిండియా కంపెనీకి, బ్రిటిష్ ప్రభుత్వానికి ఆసక్తి వున్నప్పటికీ, వృధాగాపోతున్న నదీజలాలకు అడ్డుకట్టువేసి బీడువారిన పొలాలకు నీటిని పారించి బంగారు పంటలను పండించటం ద్వారా రైతులు, గ్రామీణ ప్రజానీకం సర్వతోముఖాభి వృద్ధితో పాటు ప్రభుత్వానికి తగినంత ఆదాయం కూడా వస్తుందని భావించారు కాటన్.

కాటన్, మెకంజీ, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, డా॥ కె.ఎల్.రావు, నవాబ్ ఆలి నవాజ్‌జంగ్ లాంటి మహానుభావులు అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. కావేరి, పెన్న, కృష్ణా, గోదావరి నదులపై ఆనకట్టలు, కె.సి.కెనాల్ నిర్మాణం ద్వారా దక్షిణ భారత దేశంలో కొన్ని ప్రాంతాల్లోను గణనీయమైన ప్రగతి సాధించబడింది. స్వాతంత్రం వచ్చిన దరిమిలా దేశంలో పలుచోట్ల నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించి నూటికి 75 శాతం ప్రజానీకం నివసిస్తున్న గ్రామీణ ఆర్థికాభివృద్ధి మెరుగుపడి కొనుగోలు శక్తి పెరిగి పారిశ్రామిక అభివృద్ధికి దారితీసి, అంతిమంగా సేవా రంగం విస్తృతపడగలదని ప్రజానీకం ఆశించింది. కాని ఆ విధంగా జరగలేదు.

భాక్రానంగల్ ప్రాజెక్టును కేంద్రమే చేపట్టి కొద్ది సంవత్సరాల్లోనే పూర్తిచేయటం వల్ల పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తర ప్రదేశ్ ప్రాంతాలు ఈనాడు మిలియన్ టన్నుల గోధుమలను, బియ్యాన్ని భారత ప్రజానీకానికి అందిస్తూవున్నది. మన రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో హెచ్చు వర్షపాతం వున్నా, తక్కువ వ్యయంతోనే పలు మధ్యతరహా మేజర్ ప్రాజెక్టులు చేపట్టేదానికి అవకాశం వున్నా ఆవిధంగానూ జరగలేదు. తెలంగాణ ప్రాంతం సముద్రమట్టానికి వందలాది మీటర్ల ఎత్తులో వుండటం వల్ల ఎత్తిపోతల పథకాల మీదే ఆధారపడ వలసిన పరిస్థితి, అందుకు అవసరమైన విద్యుత్తు, ఆర్థిక వనరులు అడ్డంకిగా నిలిచాయి, తరుచుగా క్షామానికి గురయ్యే రాయలసీమకు తుంగభద్ర, కృష్ణా జలాలను పారించే ప్రయత్నం మనరాష్ట్రం ఏర్పడిన తర్వాతగాని, బచావత్ ట్రిబ్యునల్ తీర్పు వచ్చిన వెంటనే గానీ జరగకపోవటం దురదృష్టకరం. ప్రఖ్యాత ఇంజనీర్ శ్రీరామకృష్ణయ్యగారు తెలుగు గంగ, గాలేరు - నగరి, హంద్రీనీవా, పెన్నా అహోబిలం వంటి పథకాల ద్వారా రాయలసీమ రైతుల దాహార్తిని తీర్చాలని ప్రాజెక్టులకు రూపకల్పనచేసి ఎన్.టి. రామారావు గారిచేత కొన్ని పథకాలను ప్రారంభింపచేశారు.

మన రాష్ట్రంలో నీటిపారుదల రంగం పట్ల పాలకులు చూపిన నిర్లక్ష్యం, రైతుకుటుంబంలో పుట్టి పెరిగిన ప్రసిద్ధ సంపాదకులు ఎ.బి.కె. ప్రసాద్ గారిలో **నేటికి 40 సంవత్సరాల నాడే** తపనతో, ఆవేదనతో, ఆగ్రహంతో నీటిపారుదల రంగానికి సంబంధించి రాష్ట్రంలోని **మూడు ప్రాంతాల జలవనరుల గురించీ అన్ని కోణాలలో నిశితమైన పరిశీలన కావించి** ఆయనచే పలు వ్యాసాలను రాయించింది.

**"మిగతా రంగాలేవైనా సరే ప్రభుత్వ సాయం కోసం వేచి ఉండవచ్చు గాని వ్యవసాయ రంగం మాత్రం వేచివుండలేదు."**

ఈ మాట అన్నది తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూగారు. అయిన్నప్పటికీ, వ్యవసాయ రంగానికి ఆయన గాని, అనంతరం ఆ భాధ్యతలను చేపట్టిన పలువురు రాజకీయ నాయకులుగానీ ప్రభుత్వాల నిర్వహణలో రైతులకు, ముఖ్యంగా చిన్న రైతులకు సకాలంలో సరిపడ రుణ పరపతిని ఈ నాటికి అందచేయలేకపోయారు. సన్నకారు చిన్న రైతుల్లో సగం మందికి పైగా, కౌలు రైతులలో నూటికి 90 మందికి పైగా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద భూస్వాముల వద్ద హెచ్చు వడ్డీలకు రుణాలు తీసుకోవలసిన దుస్థితి బ్యాంకులు జాతీయం జరిగి నాలుగు దశాబ్దాల తర్వాత కూడా ఈ రోజుకీ కొనసాగటం బాధాకరం.

ఈ క్రమంలో రైతులు నిరంతరం ఆర్థికంగా, మానసికంగా కుంగిపోతుండం వల్ల **గత 15 ఏళ్ళలో దాదాపు 2 లక్షల 60 వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.** అయినా ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిలో తగినంత మార్పు రాలేదు. అమెరికా, యూరప్ దేశాల ఒత్తిడికి తలొగ్గి డంకెల్‌డ్రాఫ్టును సరిగా అవగాహన చేసుకోకుండానే తప్పుడు అంచనాలతో ప్రపంచ వాణిజ్య సంస్థలో సభ్యత్వానికి తలూపి భారత రైతాంగ ప్రయోజనాలను ప్రక్కన పెట్టి, దిగుమతి సుంకాలను బాగా తగ్గించి కొన్నిటిపైన పూర్తిగా తొలగించిన ఫలితంగా రైతాంగము, దేశీయ పారిశ్రామికోత్పత్తులు నష్టపోతూన్నాయి.

బడ్జెట్ లోటు పూరించాలన్న నేపథ్యంలో, ఎరువులపైనా, వ్యవసాయ విద్యుత్, విత్తనాలు, నీటిపారుదలలపైన కొద్దిపాటి సబ్సిడీ అందజేస్తున్నాం అంటూనే ఎరువుల ధరలను ఒక్క సంవత్సరంలో రెట్టింపుకు పైగా పెంచిన చేదు అనుభవం చూసాం. ఈ దురదృష్టకర పరిణామాల నేపథ్యంలో రైతులు, వ్యవసాయ కార్మికుల సంక్షేమం పట్ల పాలకులు అనుసరిస్తూవస్తున్న లోపభూయిష్టమైన విధానాలను ఎ.బి.కె. గారు ఎప్పటికప్పుడు మూడు ప్రాంతాల సమస్యలుగా సమగ్రంగా విశ్లేషణచేస్తూ పాలకుల తప్పులను ఎత్తి చూపుతూ రైతాంగ సంక్షేమం కొరకు వివిధ పత్రికల్లో వ్రాసిన వ్యాసాలను సంకలనం చేసి ఈ విశిష్ట ప్రచురణను ముందుకు తీసుకురావటం ఎంతో అభినందనీయం, ఈ ప్రచురణ, నీటి పారుదల రంగంలో రైతుల ప్రయోజనాలతో ముడిపడిన అంశాలపై పాఠకులకు ఎంతో అవగాహన కలుగ చేసేదిగా ఉంది'.

వ్యవసాయ రంగం, రైతుల ఆర్థికస్థితిగతులు గతం కన్నా ఇప్పుడు మరింత అధ్వానంగా, దుర్భరంగా తయారవటం వల్ల సాంప్రదాయకంగా వున్న **రైతు కుటుంబాలు ముఖ్యంగా యువతరం వ్యవసాయాన్ని వదిలేసి వేరే వ్యాపకాల వైపు మరలుతున్నారన్న విషయం నిస్సంకోచింగా నిజం.** అందుచేత మారుతున్న పరిస్థితులపై ఎప్పటికప్పుడు మరింత విశ్లేషణ చేస్తూ పాలకుల వైఖరిలో మార్పుకోసం. రైతాంగ సంక్షేమం కోసం నిరంతర పోరాటంలో భాగంగా అలు పెరగకుండా ఈ తరానికి మరిన్ని వ్యాసాల ద్వారా ఎబికె గారు విజ్ఞానాన్ని అందిస్తారని ఆశిస్తూ....

**- వడ్డే శోభనాద్రీశ్వరరావు**
సుప్రసిద్ధ రైతు నాయకులు,
రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి,
పార్లమెంటు మాజీ సభ్యులు.

# "ప్రజల వాణిని ఎలుగెత్తి చాటిన ఎబికె విశిష్ట సంకలనం'

తెలుగు నాట ఒకవైపు కరువు కాటకాలు, మరొకవైపు వరదల భీభత్సం నిత్యకృత్యమై ప్రజల బ్రతుకులను ప్రశార్థకం చేస్తూన్న పరిస్థితులలో అందుబాటులో ఉన్న జలవనరులను సద్వినియోగం చేసుకొని, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేసే నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి అంకిత భావంతో ప్రణాళికా బద్ధంగా కార్యాచరణను అమలు చేయని పాలకులపై ప్రసిద్ధ సంపాదకులు ఎ.బి.కె.గారు తన **విలక్షణమైన రచనా శైలిలో సాగించిన కలంపోరుకు ఈ విశిష్ట వ్యాస సంపుటి అద్దం పడుతున్నది.** కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదాలపై బచావత్ ట్రిబ్యునల్ సమగ్ర విచారణ జరిపిన తదనంతరం వెలువరించిన తీర్పుల నేపథ్యంలో తెలుగు నేల నాలుగు చెరగులకు, మరీ ప్రత్యేకించి రాష్ట్రంలోనివెనుకబడ్డ ప్రాంతాల ప్రజల దప్పికను తీర్చడానికి, మరు భూములను పంట పొలాలుగా అభివృద్ధి చేయడానికి అందుబాటులో ఉన్న జలవనరులను సద్వినియోగం చేసుకోవాలన్న తపన ఈ గ్రంథంలో ప్రస్ఫుటంగా గోచరిస్తుంది.

1974లో మొదలు పెట్టి దాదాపు మూడు దశాబ్దాలపాటు తన కలానికి పదును పెట్టి తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాల త్రాగు నీరు, సాగు నీటి అవసరాలు తీర్చే ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వాలు కనబరిచిన సాచివేత వైఖరిని ఎబికె సమర్థవంతంగా ఎండ గట్టారు. వెనుకబడ్డ ప్రాంతాలు, కరువు పీడిత ప్రజల దాహార్తిని తీర్చడానికి రూపకల్పన చేయబడ్డ ఆయా ప్రాజెక్టుల సత్వర నిర్మాణ ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. ప్రాజెక్టుల వారిగా వాటి ప్రాధాన్యతను వివరిస్తూ **వారు ఏనాడో పేర్కొన్న పలు ప్రాజెక్టులు నేటికీ పెండింగ్ ప్రాజెక్టులు గానే మిగిలి ఉండడాన్ని బట్టి** పాలకుల బాధ్యతారాహిత్యం ఏ స్థాయిలో రాజ్యమేలిందో, పామరులకు సహితం బోధపడుతున్నది.

గోదావరి లోయ ప్రాజెక్టులను పరిశీలిస్తే రాష్ట్రప్రభుత్వ డొల్లతనం మరీ బయటపడుతుంది. ఇచ్చంపల్లి ప్రాజెక్టు అటకెక్కింది. శ్రీరాంసాగర్ రెండవదశ, వరద కాలువ పథకాలు నడకలో నత్తలతో పోటీపడుతున్నాయి! ప్రస్తుత ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టుగా నామకరణం చేయబడ్డ బృహత్తర పథకం సమగ్ర సర్వేకు కూడా నోచుకోలేదు. **పొరుగురాష్ట్రాల అభ్యంతరాలు, మన రాష్ట్రంలోని సంకుచిత రాజకీయ శక్తుల అసంబద్ధ వైఖరి,** టెండర్ల గోల్‌మాల్ వగైరా చిక్కుముడుల నుండి విముక్తి పొంది "పోలవరం"బహుళార్థ సాధక ప్రాజెక్టుగా వాస్తవరూపం దాల్చడానికి ఇంకెన్నేళ్ళు పడుతుందో అర్థంకాని దుస్థితి నెలకొన్నది.

కృష్ణానదీ జలాలపై ఆధారపడ్డ ప్రాంతాల ప్రజల ఈతి బాధలు వర్ణనాతీతం. కృష్ణా, పెన్నానదులను అనుసంధానం చేయడానికి ఉమ్మడి మద్రాసు రాష్ట్రప్రభుత్వం 1951సం.లో కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి కేంద్ర ప్రణాళికా సంఘం అనుమతి కూడా

పొందిన పూర్వరంగంలో దాన్ని అడ్డుకోడం జరిగింది. తమిళ ప్రాంతాలకు కృష్ణా నీటిని తరలించుకుపోయేకుట్ర ఆ పథకంలో దాగి ఉన్నదన్న అనుమానం కోస్తాంధ్ర ప్రాంతంలో వ్యక్తం కావడంతో తెలుగు జాతి విశాల ప్రయోజనాల కోసం 6.4 లక్షల ఎకరాలకు సాగునీటి సదుపాయం లభించే అవకాశం ఉన్నా ఆ బృహత్తర పథకాన్ని కాల్దన్ని రాయలసీమ ప్రజలు త్యాగధనులుగా చరిత్రకెక్కారు. కృష్ణా - పెన్నార్ ప్రాజెక్టు పై చెలరేగిన రగడ కారణంగా కేంద్ర ప్రభుత్వం భోస్లా కమిటిని నియమించింది. సిద్దేశ్వరం గండికోట, నందికొండ ప్రాజెక్టులను ప్రత్యామ్నాయంగా నిర్మించాలని ఆ కమిటి సిఫార్సు చేసింది. తద్వారా **నిత్యకరువులకు ఆటపట్టుగా ఉన్న రాయలసీమ ప్రాంతానికి కృష్ణా జలాలను తరలించాలని ఆ కమిటి సిపార్సు చేసింది.** నందికొండ స్థానంలో నాగార్జునసాగర్ నిర్మించబడింది. కానీ ప్రతిపాదిత సిద్దేశ్వరం, గండికోట ప్రాజెక్టులు అంతర్ధానం అయ్యాయి. సిద్దేశ్వరం బదులు కనీసం బహుళార్థ సాధక ప్రాజెక్టుగా నిర్మించబడుతుందనుకొన్న శ్రీశైలం జలాశయం కేవలం జల విద్యుదుత్పాదన కోసమే మొదట నిర్మించబడింది. పర్యవసానంగా కరువు సీమ కడగండ్లు నేటికీతీరలేదు. అభివృద్ధికినోచుకోక అర్థశతాబ్ద కాలం వెనక్కి నెట్టబడింది.

1975 సం.లో బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులో రాష్ట్రంలో అప్పటికే నిర్మించబడి, నీటిని వినియోగించుకొంటున్న ప్రాజెక్టుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చి కేటాయింపులు చేశారు. తరువాత నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు, అదనంగా మహబూబ్ నగర్ జిల్లాలోని ఒక్క జూరాలకు మాత్రమే నికరజలాలను కేటాయించింది. అయినా 'ప్రియదర్శిని' జూరాల నేటికీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాలేదు. బచావత్ ట్రిబ్యునల్ తీర్పు తదనంతర కాలంలో కె.సి.కెనాల్ ఆధునీకీకరణ ద్వారా ఆదా ఆయ్యే నీటిని, శ్రీశైలం రిజర్వాయరు వద్ద పునరుత్పత్తి మూలంగా లభించే నీటిని కలిపి 19 టి.యం.సి.ల నికర జలాలతో శ్రీశైలం కుడి బ్రాంచి కాలువ (యస్.ఆర్.బి.సి.) నిర్మాణాన్ని చేపట్టారు. నీళ్ళుండి, నిధులుండి, కేంద్ర ప్రణాళికా సంఘం అనుమతి పొందినమీదట నిర్మాణం ప్రారంభించి మూడు దశాబ్దాలు గడిచిపోయినా ఈ ప్రాజెక్టు నేటికీ అసంపూర్తిగానే కుండి నడక సాగిస్తూన్నది. కృష్ణా డెల్టా ఆధునీకరణ ద్వారా ఆదా అయ్యే 20 టి.యం.సి.ల నికర జలాల కేటాయింపుతో నిర్మించ తలపెట్టిన భీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం అలసత్వానికి గురైంది.

**కృష్ణానది జలాలపై తీవ్రమైన వత్తిడి ఉన్నది. తీవ్ర వెనుకబాటుతనంలో మగ్గిపోతున్న దక్షిణ తెలంగాణ, రాయలసీమ, ప్రకాశం జిల్లా మెట్టప్రాంతాలకు కృష్ణా నది మిగులు జలాలు లేదా వరద నీరే గతయ్యింది.** మిగులు జలాలను వినయోగించుకొనే స్వేచ్ఛను బచావత్ ట్రిబ్యునల్ మన రాష్ట్రానికి దఖలు పరిచింది. కానీ రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం మూలంగా ఆ అవకాశాన్ని చేజార్చుకొన్నాము. పుణ్యకాలం దాటిపోయింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పు గడువు (మే 2000సం.) ముగియడంతో నదీ పరీవాహక ప్రాంతంలోని పై రాష్ట్రాలైన కర్నాటక, మహారాష్ట్రలు వివాదాలు రేకెత్తించాయి. కేంద్ర ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌ను నియమించింది. నీటి లభ్యతకు సంబంధించి అసంబద్ధమైన ప్రామాణికాలను

పరిగణనలోకి తీసుకోవడంతో పాటు మిగులు జలాలను సహితం మూడు రాష్ట్రాల మధ్య పంపిణీచేస్తూ తీర్పు ముసాయిదాను వెల్లడించింది. పర్యవసానంగా మిగులు జలాల ఆధారంగా ప్రస్తుత నిర్మాణంలో ఉన్న శ్రీశైలం ఎడమ బ్రాంచి కాలువ (యస్.యల్.బి.సి.) కల్వకుర్తి, నెట్టంపాడు, కోయల్‌సాగర్, హంద్రీ – నీవా ఎత్తిపోతల పథకాలు, తెలుగు గంగ, గండికోట అంతర్భాగంగా ఉన్న గాలేరు – నగరి, వెలుగొండ ప్రాజెక్టులు శాశ్వతంగా మూలనపడే ప్రమాదం ముంచుకొచ్చింది.

తుంగభద్ర సమాంతర కాలువ నిర్మాణానికి కర్నాటక ససేమిరా అంగీకరించటం లేదు. మన రాష్ట్రప్రభుత్వం కూడా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నది. వివాదాల నడుమ నలుగుతూనే పులిచింతల ఆపసోపాలు పడుతూ నిర్మాణంలో ఉన్నది. **ఉత్తరాంధ్రలోని వంశధార నదీ జలాల సద్వినియోగమే లక్ష్యంగా రూపొందించబడిన ప్రాజెక్టుల నిర్మాణంలోనూ** నిర్లక్ష్యం కొటొచ్చినట్లు కనబడుతున్నది. గోదావరి, కృష్ణా వరదల మూలంగా అపార నష్టంవాటిల్లుతున్నా నీటి నిర్వహణ, వినియోగం కోసం ప్రణాళికాబద్ధంగా కార్యాచరణకు రాజకీయ సంకల్పంతో ప్రభుత్వాలు పూనుకోకపోవడం పర్యావసానంగా రాష్ట్రప్రజలు దశాబ్దాల తరబడి కష్టాల కడలిలో జీవనం సాగిస్తూన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వాల నిర్వాకం ప్రజల పాలిట శాపంగా పరిణమించాయి. **దానికి తోడు రాష్ట్రంలోపల సంకుచిత రాజకీయ శక్తులు సృష్టించిన తగాదాలు, అంతర్రాష్ట్ర జలవివాదాలు,** సుప్రీంకోర్టు అనుమతించిన ఎత్తుకు మించి ఆల్మట్టి నిర్మాణంతో ముంచుకొస్తున్న ప్రమాదం పర్యవసానంగా సంభవించిన దుష్ఫలితాలు నేటితరాన్ని వెంటాడుతున్నాయి.

ఈ నీటి సమస్యలన్నింటితో పాటు భూసమస్య, విద్యుత్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళు, రైతాంగాన్ని నట్టేట ముంచుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సరళీకృత ఆర్థిక విధానాలపైన పలుకోణాల నుండి సమగ్రమైన ఆలోచన, విశ్లేషణతో ఎ.బి.కె.గారు కలాన్ని ఝుళిపించి సామాజిక బాధ్యతను గుర్తుచేస్తూ ప్రభుత్వంపై కన్నెర్ర చేశారనిపిస్తుంది. ఈ వ్యాస సంపుటి ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఎబికె తపన పడ్డారన్న భావన ఈ వ్యాసాలను చదువుతూంటే కలుగుతుంది. నేడు రాష్ట్రంలో నెలకొన్న సామాజిక, ఆర్థిక రాజకీయ పరిస్థితులకు దారి తీసిన పూర్వరంగం ఇందులో అలా నా కళ్ళముందు స్థూలంగా కదలాడింది.

**– టి. లక్ష్మీనారాయణ**

(ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ నాయకులు, విశ్లేషకులు)

# "పాలకులకు ఈ గ్రంథం కనువిప్పు!"

**ద**శాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని, కార్యరూపం దాల్చని, అందులోనూ పూర్తి కాని జలవనరుల సమస్యలు. వీటితో ముడిపడి ఉన్న రైతాంగ సమస్యలు పరిష్కారం కాక, రైతులు గత్యంతరం లేని స్థితిలో వ్యవసాయాన్ని వదులుకోవడానికి సమాయత్తమవుతున్న ఈ తరుణంలో సంకల్పించిన **"నీటి చుక్కలు.. నేటి రైతు వెతలు"** పేరుతో పుస్తక రూపంలో తెస్తున్న ప్రసిద్ధ సంపాదకులు **ఎబికె** గారిని మనసార అభినందిస్తున్నాను.

105 విషయ సూచికలతో కూడిన ఈ గ్రంథంలో రాష్ట్రంలోని మూడు ప్రాంతాల నీటి వనరుల గురించిన తగాదాలను **అంతర్జాతీయ న్యాయస్థానాల తీర్పుల దృష్ట్యా కూడా రచయిత పరిశీలించడం విశేషం.** వందల సంవత్సరాలుగా కృష్ణ, గోదావరి నదులు జలాల ఉపయోగంలో పాలకులు ఎవరైనా, ఏ పార్టీ వారైనా కానివ్వండి దూర దృష్టితో రాష్ట్ర వ్యవసాయం, విద్యుత్ ఉత్పాదన, త్రాగునీరు మొదలైన సమస్యలు చిత్తశుద్ధితో సంకల్పంతో నిర్ణయాలు తీసుకుని ఉంటే, ఎప్పుడో ఈ రాష్ట్రం ఎన్ని కరవు కాటకాలు వచ్చినా ఆహార ఉత్పత్తులలో అగ్రగామిగా ఉండేది.

నేను శాసన సభ్యుడిగా ఐదు సంవత్సరాలు అధికార పక్షంలో, మరుసటి ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్న కాలంలో కృష్ణ, గోదావరి నదీ జలాల వివాదాలు, ప్రత్యేకంగా కృష్ణానది పైన కర్ణాటకలో ఆల్‌మట్టి డ్యాం నిర్మాణం ఎత్తు పెంచిన సందర్భంలో నేను ఆ డ్యాంను ప్రత్యక్షంగా సందర్శించాను. శాసన సభలో ఈ సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన బృందంలో ఒక సభ్యుడిగా గోదావరి నది పైన ఇచ్చంపల్లి డ్యాం నిర్మాణానికి ఒత్తిడి తేవడం, ఆనాటి శాసనసభ చర్చ సందర్భంగా ప్రభుత్వం యిచ్చిన హామీలు ఇప్పటి వరకు నెరవేరక పోవడాన్నీ ఒక ఉదాహరణగా ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నాను. రాష్ట్రంలో అధిక వర్షాలు, తుపానులు వచ్చినప్పుడు నష్టపోయింది ఎక్కువ శాతం రైతాంగమే.

నీటి అవసరం పెరిగింది, వ్యవసాయ రంగాన్ని బహుళ జాతి కంపెనీలు గుప్పిట్లో తెచ్చుకోవడానికి వేగంగా అడుగులు వేస్తున్న ఈ తరుణంలో రైతుకు విత్తన హక్కు, ఉత్పత్తులకు లాభసాటి ధరలు, మార్కెట్ సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిన ఈ సమయంలో, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (Foreign Direct Investments) రైతుల్ని గట్టెక్కిస్తాయా అనేది మన ముందున్న ప్రశ్న.

కృష్ణ, గోదావరి, వాటి ఉపనదులు జలనవరులకు, వాటి పరీవాహక ప్రాంతంలో వ్యవసాయ భూములను సాగు చేయడానికి విలువైన ఈ విశిష్ట గ్రంథంలో పొందుపర్చిన అనేక విషయాల వల్ల పాలకులకు కనువిప్పు కల్గాలని, భావితరాలకు **ఎబికె** రచించిన ఈ పుస్తకం దిక్సూచి కావాలని మనసారా ఒక రైతుగా నేను ఆశిస్తున్నాను.

**– శ్రీ ఎం. కోదండరెడ్డి**
శాసనసభ మాజీ సభ్యులు,
అధ్యక్షులు, పి.సి.సి. కిసాన్ కాంగ్రెస్

# విషయసూచిక


| | | |
|---|---|---|
| తెలుగు సీమకు మహోదయం | .... | 1 |
| బకింగ్‌హామ్ కెనాల్ | .... | 4 |
| శుభారంభం | .... | 6 |
| పేరులో కూడా వుంది పెన్నిధి | .... | 8 |
| గోదావరిలోయ ప్రాజెక్టులు | .... | 10 |
| నీరు మెరక ఎరుగు...! | .... | 12 |
| చిన్న దీపమైనా... "గాంధీసాగర్" ప్రాజెక్టు | .... | 14 |
| విశాఖ అవసరాలు : గోదావరి జలాలు | .... | 16 |
| శ్రీకాకుళం జిల్లా యశస్సుకు శ్రీకారం | .... | 18 |
| కాటనాయనమః! | .... | 20 |
| "ఇచ్చంపల్లి" రావాలంటే... | .... | 22 |
| ఇది "జూరాల", అది "భీమ" | .... | 24 |
| తుంగభద్రా? భంగభద్రా? | .... | 26 |
| మూసీ : ఈసీ : మంజీరా | .... | 28 |
| 130 ఏళ్ళనాడు... | .... | 31 |
| ఏనాటి వంశధార? | .... | 33 |
| "భీమ" కుడి - ఎడమలు | .... | 35 |
| "ప్రియదర్శిని" | .... | 37 |
| మద్రాసు - కృష్ణ | .... | 41 |
| రైతాంగం మరవరాని కోర్టు తీర్పు | .... | 44 |
| లెఫ్ట్ కెనాల్ | .... | 46 |
| ప్రాంతం కాదు, నదీ మండలం | .... | 48 |
| మనిషీ : మంజీరా | .... | 50 |
| పులిచింతల | .... | 52 |
| పెండింగ్ ప్రాజెక్టులు - రాజకీయాలు-1 | .... | 54 |
| పెండింగ్ ప్రాజెక్టులు - రాజకీయాలు-2 | .... | 58 |
| తుంగభద్ర - రాయలసీమకు "ప్రాణభద్ర' | .... | 62 |
| "ఆల్మట్టి" చుట్టూ అలుముకుంటున్న రాజకీయం-1 | .... | 66 |
| "ఆల్మట్టి" చుట్టూ అలుముకుంటున్న రాజకీయం-2 | .... | 70 |
| "ఆల్మట్టి" రాజకీయానికి కోర్టులు పరిష్కారమా?-3 | .... | 75 |
| "ఆల్మట్టి" వివాదం కోర్టులు తీర్చలేవు! | .... | 79 |
| జల సమస్యకు ఉద్రేకాలు పరిష్కారం కాదు-1 | .... | 83 |
| జల సమస్యకు ఉద్రేకాలు పరిష్కారం కాదు-2 | .... | 87 |

| | | |
|---|---|---|
| "నర్మదా" పరిష్కారం ఆంధ్ర – కర్ణాటలకు వర్తించదా? | .... | **91** |
| కర్ణాటకపై ఒకరాయి, "మనవాళ్ళ"పై రెండు రాళ్ళు! | .... | **94** |
| ఈ ఉద్రేకాలు తగవు! | .... | **99** |
| 'జమాబందీ'కి స్వస్తి | .... | **101** |
| అణు విద్యుత్ కర్మాగారం : ఆంధ్రకు ఎగనామం? | .... | **104** |
| రాయలసీమలో థర్మల్ కేంద్రం | .... | **109** |
| సాగుభూముల రక్షణకు ఎం.ఎస్ బ్లూప్రింట్ | .... | **112** |
| రాజకీయ 'జాగా'ల కోసం ఉద్యమాల 'జాగరణ'కన్నా... | .... | **116** |
| రైతాంగాన్ని నట్టేట ముంచుతున్న పాలకులు! | .... | **122** |
| 'అనంత' పరిష్కారం అందరానిదా! | .... | **126** |
| నిలువునా మునిగిన రైతు | .... | **130** |
| రైతాంగ దుస్థితికి నిలువుటద్దం ఈ పుస్తకం! | .... | **133** |
| ఎంతకాలం ఇలా మోసం చేస్తారు? | .... | **137** |
| ఇది జల సమస్యా! రాజకీయ 'జిల' సమస్యా?!(1) | .... | **140** |
| ఇది జల సమస్యా! రాజకీయ 'జిల' సమస్యా?!(2) | .... | **144** |
| జల నిధుల ప్రయివేటీకరణ : జనాలకు ప్రాణ హాని! | .... | **147** |
| ఎరువుల ధరలు : ప్రపంచ బ్యాంక్ తాఖీదు! | .... | **150** |
| 'కాబూలీవాలా' దారిద్ర్య నిర్మూలన పథకాలు! | .... | **153** |
| 'ఎన్నికల పంట' రుణాలు! | .... | **156** |
| **1857** తర్వాత భారత రైతాంగ తిరుగుబాట్లు<br>నాడు జమిందార్ల పైన, నేడు కార్పొరేట్ జమీలపైన...!! | .... | **160** |
| డెల్టా రైతాంగం : కర్ణాటక సిద్ధాంతం! (1) | .... | **168** |
| డెల్టా రైతాంగం : కర్ణాటక సిద్ధాంతం! (2) | .... | **172** |
| ఆంధ్రకు కర్ణాటక, తమిళ రైతుల ఆదర్శం | .... | **176** |
| 'పరగోడు'పై సమాచారం దాచిన 'దేశం'! | .... | **180** |
| బచావత్ ప్రతిపాదన : శ్రీరామకృష్ణయ్య ముందుచూపు | .... | **184** |
| జల వివాదంలో ఆశ్రయించాల్సింది కోర్టును కాదు! | .... | **188** |
| నేడు నీటికోసం, విత్తనాల కోసం, రేపు.. | .... | **192** |
| భూ వనరులు : "కరాచీ కాంగ్రెస్" నిర్ణయాలు<br>కాంగ్రెస్సే తలపెట్టిన తొలి చారిత్రక సంస్కరణలు:గుణపాఠాలు | .... | **196** |
| భూ పంపిణీ వేరు! రాజకీయ పక్షాల<br>'భూ దాహ'పు ఉద్యమాలు వేరు! | .... | **203** |
| మద్దతు ధర : అసలు రహస్యం | .... | **211** |
| ఉచిత విద్యుత్తు, పెరిగిన ఆయకట్టూ, పంటదిగుబడీ<br>వరి ధరలో జమ పడవా?! | .... | **215** |

| | | |
|---|---|---|
| 'కాబూలీవాలా' దారిద్ర్య నిర్మూలన పథకాలు! | .... | **225** |
| ఎరువుల ధరలు : ప్రపంచ బ్యాంక్ తాఖీదు! | .... | **228** |
| రైతాంగాన్ని నట్టేట ముంచుతున్న పాలకులు | .... | **231** |
| నీళ్లు కావాలి, కన్నీళ్లు కాదు! | .... | **235** |
| కృష్ణాజలాలు : 'గౌడ' గూఢార్థాలు | .... | **240** |
| రాయలసీమ ఆవేదన | .... | **246** |
| తెలుగుగంగ : దురహంకార ధోరణులు | .... | **252** |
| తుంగభద్ర బోర్డు రద్దయితే... | .... | **255** |
| రైతుల నడుము విరిచే విజన్-2020 | .... | **258** |
| విద్యుత్ సంస్కరణల పేరిట రైతాంగానికి టోపీ! | .... | **274** |
| 'కలహండీ' దారిలో 12 తెలుగు జిల్లాలు! | .... | **280** |
| "కరువు అంటే అందరికీ ఇష్టమే"! : ఎందుకట?! | .... | **282** |
| ప్రపంచ బ్యాంక్ "సంస్కరణల' ఫలితం! | .... | **284** |
| రైతాంగం సమస్యలు - వ్యవసాయ సంబంధాలు | | |
| సబ్సిడీల కోత : రైతుల నొసటిపై చిదంబరం గీత! | .... | **287** |
| రైతాంగానికి చారిత్రిక "వ్యవసాయ శాసనం!" | .... | **291** |
| రైతు రుణ విమోచన చట్టాలు - ఆర్థిక సంస్కరణలు-ఆత్మహత్యలు-1 | .... | **295** |
| రైతు రుణ విమోచన చట్టాలు - ఆర్థిక సంస్కరణలు-ఆత్మహత్యలు-2 | .... | **299** |
| విపత్తుకు పరిష్కారం సర్వసన్నద్ధత-1 | .... | **304** |
| విపత్తుకు పరిష్కారం సర్వసన్నద్ధత-2 | .... | **308** |
| వాణిజ్య పంటలు - రైతుల కడగండ్లు | .... | **312** |
| విపత్తుకు శాశ్వత నివారణ పథకం | .... | **315** |
| వరద పీడిత ప్రాంతాలకు కాటన్-కోటేశ్వరం ఫార్ములా-1 | .... | **319** |
| వరద పీడిత ప్రాంతాలకు కాటన్-కోటేశ్వరం ఫార్ములా-2 | .... | **323** |
| ఆకస్మిక వరదలకు మూలకారణం? | .... | **327** |
| ఎరువుల ధరలు నిర్ణయించేదెవరు? | .... | **331** |
| "సస్యవిప్లవం" సారథి సుబ్రహ్మణ్యం : వాస్తవాలు! | .... | **335** |
| ప్రజల్లో చైతన్యం కోసం ప్రతి ఏటా "తుపాను వారం" | .... | **339** |
| "రైతాంగానికీ, దేశానికీ ఢిల్లీ సదస్సు హెచ్చరిక | .... | **343** |
| ఆ రైతు ఆత్మహత్య ఎవరి పాపం? | .... | **347** |
| సమస్యలు తీర్చకుండా రైతు జాతరలెందుకు? | .... | **351** |
| ఏరువాకకు "ఏసుబిడ్డ" అడ్డంకులా? రైతన్నలకు హెచ్చరిక | .... | **356** |
| ప్రత్యేక అనుబంధాలు | .... | **360** |

# తెలుగు సీమకు మహోదయం

**జ**ననం, ఏదైనా కానివ్వండి, అది ముదావహం. నదులను, సముద్రాలను, ఆమాటకొస్తే అసలు జలాన్నే చూసి భయపడేవారు కూడా, వాటి గంభీరతను చూసి ఉప్పొంగిపోతారు. మహానదుల గమనాలను మళ్ళించగలిగినవారి ఆనందానికి మేరలేదు, వుండజాలదు. అలాగే మహా వంతెనలను చేతులారా నిర్మించినవారి సంతోషానికి అదుపు వుండదు.

ఈ రోజు పర్వదినం. నేడు తెలుగుసీమకు మహోదయం. ఇది ఒక్క గోదావరి వాసులకే కాదు, తూర్పు కోస్తా అంతటా, అటు మదరాసు నుంచి, ఇటు కలకత్తావరకు వున్న ప్రాంతీయులందరికీ పర్వదినం. **సర్ ఆర్థర్ కాటన్** మహనీయుడు నాడు గోదావరికి ధవళేశ్వరంవద్ద ఆనకట్ట కట్టి అపర భగీరథుడై నిలచాడు; ఆనాడు ఎంతగా ప్రజలు ఆనందించారో నేడూ, మన ఇంజనీర్లు, అసంఖ్యాకులైన కార్మికులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి నిర్మించిన మహావారధి – గోదావరి రైలు–రోడ్డు వంతెనను చూచి, అంతగానూ ఆనంద పరవశులవుతారు. ఈ శుభ సమయంలో ఇంజనీర్లను, టెక్నీషియన్లను, మరి ఈ బృహత్ నిర్మాణం ఏ కష్టజీవులవల్ల సుసాధ్యం కాగల్గిందో ఆ కార్మికులను మనం మనసారా అభినందించాలి.

ప్రపంచంలో రెండవదిగా, ఆసియా ఖండంలోనే పెద్దదిగా, అపురూపమైనదిగా పేర్కొంటున్న ఈ రైలు–రోడ్డు వంతెన పూర్తికావడంతో ఉభయ గోదావరుల మధ్య అనంతమైన సయోధ్య, వర్తకవాణిజ్యాల సత్వరాభివృద్ధి సుసాధ్యం కాగల్గుతుంది. కూతవేటు దూరంలోనే వున్నా, సహజమైన కలయికకు దూరాభారంగా భావిస్తున్న కొవ్వూరు, రాజమండ్రివాసుల మధ్య సాన్నిహిత్యం పెంపుదలకు ఇది పెద్ద సేతువు. భారతీయ రైలుమార్గాలలో అతి రద్దీగా వుండే ఈ మార్గంలో కొత్త వంతెనవల్ల రద్దీ తగ్గుతుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించిన అపురూపమైన అవకాశాలతో మనం ఎన్నైనా సాధించగలమని, ఈ నిర్మాణం మనకు బోధిస్తోంది. సస్పెన్షన్ బ్రిడ్జీలలో, కాంటిలివర్ బ్రిడ్జీలలో ప్రపంచ ప్రసిద్ధికెక్కిన వెరజానో వారోస్, గోల్డెన్‌గేట్ (న్యూయార్క్‌సిటి), క్విబెక్ (కెనడా) బ్రిడ్జీలకు మించిన గోదావరి రైలు–రోడ్డు వంతెన ఆధునిక సాంకేతిక ప్రమాణాలలో తనకి తనే సాటి.

ఈ శుభ సమయంలో గోదావరి మండలం ఆశిస్తున్న మరొక అవకాశాన్ని, వెల్లడిస్తున్న ఒక నిరాశను కూడా మన ప్రభుత్వం గణనలోకి తీసుకోవాలి. సహజ

సౌందర్యంతో, సహజ వనరులతో, అంతకు మించిన మానవ సంపదతో విరాజిల్లగలది అఖండ గోదావరి ప్రాంతం. దాని సమగ్రమైన అభివృద్ధికి, మరిన్ని లక్షల ఎకరాలను సేద్యయోగ్యం చేసుకొనడానికి గోదావరి జలాలను సద్వినియోగపరచగల **రామపాదసాగరు ప్రాజెక్టు** అవసరం ఎంతైనా వుంది. కాటన్ పెట్టిన గడువు పూర్తికాగా, ప్రస్తుతపు ఆనకట్టకు అతుకులు పెట్టడమేగాని, గోదావరి బరాజ్ నిర్మాణం చేపట్టడం లేదు. సంక్షోభాలు ముంచుకు వచ్చినప్పుడు తప్ప ముందు ఆలోచన చేయలేనివాళ్ళు మహానదుల గమనాలను అవసరాలకు మళ్ళించుకోలేరు. గంగ-కావేరీల అనుసంధానం గురించిన ఆలోచన మంచిదేగాని, మన ముందున్న తక్షణ సమస్యలను విస్మరించడం వరదను మించిన ముప్పు!

మానవేతిహాసంలో వెల్లివిరిసిన మహానాగరికతలన్నీ నదీజలాలు మళ్ళించుకుని, సస్యసీమలను కల్యాణశాలలుగా తీర్చిదిద్దుకున్నవే. కాని మన దేశంలో పెక్కుమంది నదీతీరవాసులే నేడి నీటి కరువుకు, తిండి కరువుకు గురి అవుతున్నారు. నదీజలాలు ఎక్కువగా సముద్రాల పాలవుతున్నాయి. ఆ నీటిని రక్షించుకుని, వాటికి ముగుతాడువేసి, ముంపు నివారించుకోలేక, పంటలకూ, ప్రాణాలకు ముప్పు వాటిల్లడం చూస్తున్నాం. నీరు వృధాపోతున్న మన నదులలో పేరెన్నికగన్నవి కృష్ణ, గోదావరులు. పెను వరదలలో "శివువుకు దక్కని స్తన్యంలా ప్రవహించగల" గోదావరి ఒక్కటే సెకండుకు 28 లక్షల ఘనపుటడుగుల నీటిని సముద్రానికి అర్పిస్తోంది. అటు పంటసీమలకూ దక్కడం లేదు, ఇటు ప్రజల, పరిశ్రమల అవసరాలకూ అందడం లేదు. విద్యుచ్ఛక్తి కొరత, దుర్భిక్షం గురించి నిత్యమూ చెప్పుకోగలమేగాని, ఆ నీటిని కాపాడుకొని, కార్యం నెరవేర్చుకోవడం లేదు. ఈ విషయం కాటన్ ఏనాడో స్పష్టం చేశాడు:

**"నీటిని నిల్వబెట్టుకోవడం, ఇండియాను పెంచిపోషించుకోవలసిన ప్రాథమిక అవసరాల్లో ఒకటి. దీనివల్ల పొందే ప్రతిఫలం ఏ బంగారు గనినుంచి తీయగల ఆదాయం కంటే మిన్నగా వుంటుంది. అలా ఆదా కాగల ప్రతి పదిలక్షల ఘనపు గజాలనీరు, నదులను రెగ్యులేట్‌చేసి, వరదలను నివారిస్తుంది. ... ఈ విధంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో, అత్యంత సానుకూలమైన ప్రాంతాలకు దాని పంపిణీలో ఇండియాకు వున్నన్ని అవకాశాలు, వనరులు మరే దేశానికి లేవు".**

అయినా మన ప్రభుత్వాలు చాలా విషయాలలో మాదిరే, ఈ సమస్యలను పెడచెవిని పెడుతున్నాయి. అలా చేయబట్టే **రామపాదసాగరు ప్రాజెక్టు ప్రతిపాదన 1948లోనే వచ్చినా, అయిదు ప్రణాళికలు రచించినా, మనకు కన్పించడం లేదు.** ఎంతసేపూ దామోదర్, హీరాకుడ్, భాక్రా మున్నగు ఇతర ఉత్తర భారతదేశపు డాములనే కేంద్రం

వరించిందికానీ, రామపాద సాగరును ప్రేమించలేదు! ఈ **ప్రాజెక్టువల్ల అదనంగా విశాఖ, ఉభయ గోదావరులలో, తెలంగాణాలో అనేక లక్షల ఎకరాలు** సాగై తిండి గింజలు పుష్కలంగా దొరకుతాయని చెప్పినా వినలేదు.

ఇలా ఎన్నో ప్రాజెక్టులు సాంకేతికానుమతి పేరిట, నిధుల కొరత పేరిట ఉత్తరాంధ్రలో పూర్తికాకుండానో, సగం పనితోనో మూలుగుతున్నాయి. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలకు పరిశుద్ధమైన మనస్సు, దృష్టి వుంటే అసాధ్యం అన్నది లేదు.

లెవీలు, డ్రైనేజీసెస్సులు, ఇతర పన్నుల మీద వున్నంత ఆసక్తి, వ్యవస్థను మార్చి, అవినీతిని తొలగించి, ప్రణాళికలు, ప్రాజెక్టులను అమలు జరపడంలో వుంటే - ప్రాంతాలకు ప్రాంతాల రూపురేఖలనే మార్చివేయవచ్చు. ఈ ప్రజల జీవితంలో మరొక నూతన శకాన్నే సృష్టించుకోవచ్చు.

ఆ దూరదృష్టి కలవాడు కాబట్టే నిజాయితీపరుడైన కాటన్ ఆనాడు గంగ-కావేరీలకే కాదు, భారత, చైనా నదీ వ్యవస్థలమధ్యనే అనుసంధానం సాధించగల ప్రణాళికలు వేశాడు.

**(గోదావరిపై "రైలు-రోడ్డు వంతెన" ప్రారంభోత్సవం సందర్భంగా "ఈనాడు" (1974) సంపాదకీయం)**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1484**

* * *

**Read other books by Dr. A. B. K. Prasad @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Dr.+A.B.K.+Prasad&id=485**